www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -362 మంగళవారం 25 మార్చి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# విస్తరణ కొలిక్కి ?

## రాష్ట్ర మంత్రివర్గంలోకి నలుగురికి అవకాశం

రేసులో సుదర్శన్‌రెడ్డి, రాజగోపాల్, వివేక్, వాకిటి శ్రీహరి


పలువురి శాఖల్లోనూ భారీగా మార్పులు!

ఏఐసీసీ పెద్దలతో రేవంత్, భట్టి, మహేశ్, ఉత్తమ్ భేటీ

ఖర్గే, రాహుల్, వేణుగోపాల్‌తో 2 గంటల పాటు చర్చలు

క్యాబినెట్‌పై ఇదే చివరి భేటీ అంటున్న మహేశ్ కుమార్





**న్యూఢిల్లీ,మార్చి 24,ప్రజావినికిడి:** తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ఎట్టకేలకు కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. ఈ నెలాఖరులోగా మంత్రివర్గ కూర్పు పూర్తయే అవకాశముందని కాంగ్రెస్ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. సోమవారం ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సుదీర్ఘంగా భేటీ అయ్యారు. సాయంత్రం 6.30 గంటలకు మహేశ్ కుమార్ గౌడ్ ఏఐసీసీ కార్యాలయానికి వెళ్లగా, 7 గంటల సమయంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఒకేసారి అక్కడికి చేరుకున్నారు. ఉత్తమ్ ఆలస్యంగా వెళ్లి, అందరి కంటే ముందే బయటికి వచ్చేశారు. రెండు గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణ కొలిక్కి వచ్చినట్టు తెలిసింది. అసెంబ్లీ సమావేశాల తర్వాత జరిగేది మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ అని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంత్రివర్గంలో నలుగురికి అవకాశం కల్పించడంతో పాటు పలువురు మంత్రుల శాఖల్లో మార్పులు జరిగే చాన్స్ ఉన్నట్టు అభిప్రాయపడుతున్నాయి. మిగతా 2లో...

# ఎంఎంటిఎస్‌లో యువతిపై అత్యాచారయత్నం

**రైలు బోగీలో ఒంటరిగా ఉన్నయువతిపై**

**అఘాయిత్యంచేయబోయిన దుండగుడు**

**తప్పించుకునేందుకురైల్లోంచి దూకిన యువతి,తీవ్రగాయాలు**

**దుండగుడిగుర్తింపు త్వరలో పట్టుకుంటామని పోలీసులప్రకటన**



హైదరాబాద్ మార్చి 24,**ప్రజావినికిడి:**సికింద్రాబాద్ రై ల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. ఎంఎంఎటిఎస్ రైలులో ప్రయాణిస్తున్న యువతిపై ఓ ఆగంతకుడు అత్యాచార యత్నాని కి పాల్పడ్డాడు. అనంతరపురం జిల్లాకు చెందిన యువతి మేడ్చల్ సమీపంలో వసతి గృహంలో ఉంటూ అక్కడే ప్రైవేటు ఉద్యోగం చేస్తోంది. ఈ నెల 22వ తేదీన సెల్‌ఫోన్‌ను రిపేరు చేయించుకోవడానికి సికింద్రాబాద్‌కు వచ్చింది. తన పని పూ ర్తి చేసుకున్న అనంతరం శనివారం రాత్రి 7.20 గంటలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఎంఎంటిఎస్ రైలులో మేడ్చల్‌కు తిరుగు ప్రయాణమైంది. మిగతా 2లో...

# అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

## సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ,మార్చి 24,ప్రజావినికిడి:** అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మను ఉంచుతూ..సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సీజేఐ సంజయ్ ఖన్నా, న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, సూర్య కాంత్, ఓసీ ఓకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. మిగతాది 2లో...

# ఆర్‌ఎస్‌ఎస్ నీడలో దేశీయ విద్య

## జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాహుల్



**న్యూఢిల్లీ,మార్చి 24,ప్రజావినికిడి:** భారతీయ విద్యావ్యవస్థను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్‌ఎస్‌ఎస్ నాశనం చేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎన్ఇపి 2020, యుజిసి ముసాయిదా నిబంధనలు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో చేపట్టిన నిరసనలో రాహుల్‌గాంధీ పాల్గన్నారు. విద్యార్థులనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడారు. మన విద్యావ్యవస్థ ఆర్‌ఎస్‌ఎస్ చేతుల్లోకి వెళితే దేశం నాశనమౌతుందని, ఉపాధి అంతరించిపోతుందని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ నామినేట్ చేసిన అభ్యర్థులే ఇప్పుడు దేశమంతటా యూనివర్శిటీ–ల్లో వైస్ ఛాన్సలర్లుగా ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్ర యూనివర్శిటీ–ల్లోనూ విసిలను ఆర్‌ఎస్‌ఎస్ నామినేట్ చేస్తోందని అన్నారు. మిగతా 2లో...

# హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్

**మే 1తో ముగియనున్న ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం**

**ఈ నేపథ్యంలో తాజాగా షెడ్యూల్‌ను విడుదల చేసిన ఎన్నికల సంఘం**

**మార్చి 28న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల**

**ఏప్రిల్ 4 నామినేషన్లు దాఖలుకు ఆఖరి గడువు**

**ఏప్రిల్ 23న పోలింగ్.. 25న ఎన్నికల ఫలితాలు**




హైదరాబాద్‌మార్చి 24,**ప్రజావినికిడి:** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు తాజాగా షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం మార్చి 28న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఏప్రిల్ 4 నామినేషన్లు దాఖలుకు ఆఖరి గడువు. 7న దాఖలైన నామినేషన్లను పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహారణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. ఏప్రిల్ 23న పోలింగ్, 25న ఎన్నికల ఫలితాలు వెల్లడవుతాయి.

# భూభారతి వచ్చాక రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపు

**త్వరలో భూముల ధరలు పెంచబోతున్నాం**

**అసైన్డ్ భూముల అమ్మకానికిఅవకాశం లేదు**

**6వేల మందికి సర్వేయర్లుగా ఛాన్స్**

**సాదాబైనామాల కొత్త దరఖాస్తులు స్వీకరించం**

**ఆన్‌లైన్‌లో నమోదు అయినవాటికి పరిష్కారం**

**ఎల్‌ఆర్‌ఎస్‌కు మంచి స్పందన వస్తోంది**

**ఇప్పటికైతేగడువు పొడిగించే అవకాశం లేదు**

**ఎంఎల్ఏ అనిరుధ్‌తో నాకు విభేదాలు లేవు**

**మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



2లో.

# ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

## సీనియర్ ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు

## సిఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



2లో.

# మహేశ్వరరెడ్డి వర్సెస్ పొన్నం



హైదరాబాద్ మార్చి 24,**ప్రజావినికిడి:** మీ మేనిఫెస్టో లో మూసి ప్రక్షాళన ఉంది, దానికి నిధులు ఎందుకు కేటాయించలేదు? అంటూ బిజెఎల్‌పి నేత మహేశ్వరరెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సోమవారం బడ్జెట్ పద్దులపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ మూసికి సంబంధించి నిధులు ఇస్తారా లేదా%ా%? హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి చెప్పాలన్నారు. మీరు మేనిఫెస్టోలో పెట్టిన మూసికి నిధులు ఇస్తారా లేదా..?, మూసి అభివృద్ధి తెలంగాణలో అంతర్భాగం కాదా? అని ప్రశ్నించారు.



2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఎంఎంటిఎస్‌లో యువతిపై అత్యాచారయత్నం

(మొదటి పేజి తరువాయి)
మహిళ బోగిలో ఎక్కిన ఆ యువతితోపాటు మరో ఇద్దరు యువతులు ఉన్నారు. వారు మార్గమధ్యలో అల్వాల్ రైల్వే స్టేషన్‌లో దిగిపోయారు. దీంతో మహిళా బోగిలో యువతి ఒంటరిగా ఉండటాన్ని గమనించిన ఆగంతకుడు ఆమెపై బలత్కారం చేయడానికి యత్నించారు. అతని నుంచి తప్పించుకునే క్రమంలో యువతి నడుస్తున్న రైలులోంచి బయటకు దూకేసింది. దీంతో ఆ యువతికి తలకు బలమైన గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఆమె కాలు విరిగి ముఖం, తలపైన గాయాలై అచేతనంగా పడిపోయింది. స్థానికులు 108 ద్వారా పోలీసులకు సమాచారం అందించడంతో చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. రైల్వే పోలీసులు, స్థానిక పోలీసులతో కలిసి నిందితుడి కోసం 4 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు.

సిసి ఫుటేజి ఆధారంగా ఇప్పటికే నిందితున్ని గుర్తించిన పోలీసులు అతన్ని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు రైల్వే ఎస్‌పి చందనదీప్తి తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా త్వరలోనే నిందుతున్ని అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. ఎస్‌పి చందన దీప్తి తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 22వ తేదీ రాత్రి 8.30 గంటల సమయంలో ఈ ఘటన జరిగిందని తర్వాత రోజున బాధితురాలు ఫిర్యాదు చేసిందని ఈ క్రమంలో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మేడ్చల్ జిల్లా గుండ్ల పోచమ్మ రైల్వే స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగిందని తెలిపారు. రాత్రి 7.20 గంటల సమయంలో సికింద్రాబాద్ ఎంఎంటిఎస్ రైలులో మహిళబోగిలో ప్రయాణిస్తుండగా 8.30 గంటల సమయంలో మేడ్చెల్‌కు దగ్గరలో బోగిలో ఒంటరిగా ఉన్న ఆమెపై ఓ ఆగంతకుడు ఆమె చేయి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా తన రూంకు రావాలని బలవంతం చేశాడు. అతన్ని తప్పించుకునే క్రమంలో గుండ్లపోచమ్మ రైల్వేస్టేషన్ సమీపంలో నడుస్తున్న రైలు నుంచి ఫోన్‌లో మాట్లాడుతూ కిందకు దూకేసిందన్నారు. 108 ద్వారా సమాచారం మేరకు యువతిని గాంధీ ఆసుపత్రికి తరలించడం జరిగిందని, గాయాల పాలైన యువతి ఆరోగ్యం నిలకలడగా ఉందని ఆమె తెలిపారు. నిందితున్ని త్వరలోనే పట్టుకుంటామన్నారు. కాగా మెరుగైన వైద్యం కోసం బాధితురాలిని సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు.

**మహిళలకు భద్రత కరువు : బిఆర్‌ఎస్**

కాగా ఎంఎంటిఎస్ రైలులో యువతిపై అత్యాచార యత్నాన్ని పలువురు ప్రజాప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. సోమవారం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతిని మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు పలువురు నేతలు పరామర్శించారు. బాధితురాలికి మద్దతుగా బిఆర్‌ఎస్ నేతలు పెద్ద ఎత్తున గాంధీ ఆసుపత్రికి తరలివచ్చారు. జిఆర్‌పి ఎస్‌పి చందనదీప్తి యువతిని పరామర్శించారు. మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందన్నారు. బాధితురాలికి అండగా ఉంటామన్నారు. లైంగిక దాడికి యత్నించిన దుండగున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని , ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంఎల్‌సి కవిత ఫోన్‌లో చందనదీప్తితో మాట్లాడి యువతి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకున్నారు. యువతిపై జరిగిన ఘటన తీవ్రంగా కలచివేసిందని నిందితున్ని కఠినంగా శిక్షించాలన్నారు.

## అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

(మొదటి పేజి తరువాయి)
దీనికి మందు, జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది. ఈనెల 14న తుగ్లక్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చెలరేగడంతో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలన మైంది. అగ్నిప్రమాదం జరిగి సమయంలో వర్మ, ఆయన భార్య భోపాల్‌లో ఉన్నారు. అగ్నిప్రమాదం సందర్భంగా స్టోర్‌రూమ్‌లో కాలిన నోట్ల కట్టలు కనిపించిన వీడియోను ఢిల్లీ పోలీసు కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన ఈ వీడియోతో సహా తన నివేదికను సీజేఐ సంజీవ్ ఖన్నాను అందజేశారు. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఈ సమాచారం ఉంచింది. ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు మూడు రాష్ట్రాల న్యాయమూర్తులతో కమిటీ-ని సీజేఐ నియమించారు. కాగా, తనకు కానీ, తన కుటు-ంబ సభ్యులకు కానీ ఈ నోట్ల కట్టలతో ఎలాంటి సంబంధం లేదని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు జరిగిన కుట్ర ఇదని జస్టిస్ వర్మ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఐ, కార్డులతోనే జరిపానని, తన స్టోర్‌రూమ్‌ను కేవలం చెత్తను ఉంచేందుకే వాడతామని తెలిపారు.

## ఆర్‌ఎస్‌ఎస్ నీడలో దేశీయ విద్య

**(మొదటి పేజి తరువాయి)**దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని కుంభమేళా గురించి ప్రస్తావించారు, కానీ ఉపాధి గురించి మాత్రం మాట్లాడలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువతను నిరుద్యోగులుగా మార్చిందని మండిపడ్డారు. ఉపాధి గురించి మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని విద్యార్థులకు సూచించారు. దేశంలోని సంపదనంతా అంబానీ, అదానీలకు పంచిపెడుతోందని, అన్ని ప్రభుత్వ సంస్థలను ఆర్‌ఎస్‌ఎస్‌కు అప్పగిండచం బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ మోడలన లక్ష్యమని అన్నారు. మనమందరం ఐక్యంగా వారిని తిప్పికొట్టాలని అన్నారు.

## ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

### సీనియర్ ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు
### సిఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్‌మార్చి 24,**ప్రజావినికిడి:** ఎస్‌ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్‌-ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు-ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

# భూభారతి వచ్చాక రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపు

## మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చిట్‌చాట్

హైదరాబాద్ మార్చి 24,**ప్రజావినికిడి::**
త్వరలో రాష్ట్రంలో భూముల ధరలు పెంచబోతున్నామని, భూ భారతి అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నా రు. ఈ మేరకు ఆయన అసెంబ్లీ లాబీలో సోమవా రం మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భం గా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ భూ సర్వే కో సం ప్రతి మండలానికి సర్వేయర్, డిప్యూటీ సర్వేయర్‌లను నియమిస్తామని చెప్పారు. భూమి సర్వే కావాలంటే అమ్మకం, కొనుగోలు దారుల విజ్ఞప్తి మేరకే జరుగుతుందని, అది చట్టంలో ఉందని ప్ర భుత్వం ప్రత్యేకంగా భూ సర్వే ఏమీ చేయమని, పొజిషన్‌లో ఉన్న భూమికి, రికార్డులకు చాలా తే డా ఉందని ఆయన పేర్కొన్నారు. 10,956 విఆర్ ఓ పోస్టులను మంజూరు చేశామని, ఉన్న విఆర్‌ఓ, విఆర్‌ఏలకు ఇంటర్ విద్యార్హతగా పెట్టామని ఆయ న తెలిపారు. అలాగే లైసెన్స్ సర్వేయర్లకు అవకా శం ఇప్పిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్స్ సర్వేయర్లకు అవకాశం ఇస్తామని,వీరికి శిక్షణ ఇస్తామని ఆయన చెప్పుకొచ్చారు. ఎల్‌ఆర్‌ఎస్ పథకం మార్చి 31వ తేదీ వరకు గడువు ఉం దని, ఆ లోగా డబ్బులు చెలించిన వారికి 25 శా తం డిస్కౌంట్ ఇస్తున్నామని మంత్రి పొంగులేటి వె ల్లడించారు. పేమెంట్ చెల్లించగానే పురపాలక శా ఖ ఎల్‌ఆర్‌ఎస్ క్రమబద్దీకరణకు సంబంధించి ధ్రు వీకరణ పత్రం ఇస్తున్నామన్నారు. ఎల్‌ఆర్‌ఎస్‌కు ఆశించిన స్పందన ఉందని అయితే గడువు పొడిగించే ఆలోచన ఇప్పటికైతే లేదని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఎల్‌ఆర్‌ఎస్ ఇప్పుడు కట్టకపోతే ఇల్లు కట్టుకోవడానికి అనుమతి కావాలనుకున్నప్పుడు 100శాతం ఎల్‌ఆర్‌ఎస్ ఫీజును కట్టాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అక్రమ లే ఔ ట్లు రిజిస్ట్రేషన్ చేసి సబ్ రిజిస్ట్రార్లు సస్పెండ్ అవుతున్నారని, ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఎల్‌ఆర్‌ఎస్‌ను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరని, భూమికి మ్యాప్ లేని వాళ్లకు కూడా సర్వే చేయించి నిర్ధారిస్తామని ఆయన పేర్కొన్నారు.

**15 నుంచి 20 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నాం**

భూ భారతి పూర్తి దాదాపు పూర్తయ్యిందని, త్వరలోనే దానిని అందుబాటులో తెస్తామని ఆయన తెలిపారు. ధరణి సమస్యలు దాదాపు పరిష్కారం అయ్యాయని ఆయన అన్నారు. భూ భారతిలో భాగాంగా రిజిస్ట్రేషన్‌లకు స్లాట్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని, ఆధార్‌తో లింక్ చేస్తామని, 15 నుంచి 20 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ కోసం దాదాపు 40 నిమిషాలు పడుతోందని, రాష్ట్రంలో దాదాపు 15 చోట్ల పైలెట్ ప్రాజెక్టులు చేపట్టామని, అక్కడ అమల్లో వచ్చే ఇబ్బందులను అధిగమించి రాష్ట్ర వ్యాప్తంగా దానిని అమలు చేస్తామని ఆయన తెలిపారు.

తనకు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మధ్య ఎలాంటి సమస్య లేదని, తనకు ఏ ఎమ్మెల్యేతో ఇబ్బంది లేదని, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెబుతున్న అభిమన్యు రెడ్డి అనే వ్యక్తి ఎవరో తనకు తెలియదని మంత్రి స్పష్టం చేశారు. సమస్య ఉంటే దానికి పరిష్కారం చూపుతామని, వ్యక్తులను చూడమని, పరిష్కారం చేయగలిగినవే చేస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

రిజెక్ట్ చేసిన దరఖాస్తులు అథారిటీలో అప్పీల్
అలాగే సాదాబైనామాల విషయంలో కొత్త దరఖాస్తులు స్వీకరించబోమని ఆయన స్పష్టం చేశారు. 13 లక్షల పాత దరఖాస్తులను గత ప్రభుత్వం రిజెక్ట్ చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. రిజెక్ట్ చేసిన దరఖాస్తులను అప్పిలేట్ అథారిటీలో అప్పీల్ చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వం హయాంలో ఆన్‌లైన్‌లో నమోదైన 12 లక్షల సాదాబైనామాలు మాత్రమే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. అసైన్డ్ భూములు అమ్ముకోడానికి అవకాశం లేదని ఆయన తెలిపారు.

**అర్బన్ ఏరియాలో లక్షా 13 వేల ఇళ్ల మంజూరు**

ఇందిరమ్మ ఇళ్ల పేర్ల మార్పు ఏమీ ఉండదని, తాము రూ.5 లక్షలు ఇస్తున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూరల్ లో ఒక ఇంటికి రూ.72వేలు ఇస్తుందని, అర్బన్ లో అయితే రూ.1.5లక్షల ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు. కేంద్రం ప్రధాని ఆవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో లక్షా 13 వేల ఇళ్లను మంజూరు చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం 1.50 లక్షలు మాత్రమే ఇస్తుందని, మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. రూరల్ ఏరియాకు సంబంధించి కేంద్రం ఇంకా క్లారిటీ ఇవ్వలేదని ఆయన తెలిపారు.

# విస్తరణ కొలిక్కి ?

(మొదటి పేజి తరువాయి)
ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన కొంతమంది కీలక నేతలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే అంశంపై సమావేశంలో కీలకంగా చర్చించినట్టు తెలిసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిలకు అవకాశం ఇవ్వాలనే అంశంపై చర్చ జరిగినట్టు సమాచారం. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకాటి శ్రీహరి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన సుదర్శన్‌రెడ్డిల పేర్లు ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలిసింది. సుదర్శన్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టుబట్టినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. సుదీర్ఘంగా చర్చించిన తర్వాత నెలకొన్న పరిస్థితిలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, వాకాటి శ్రీహరి ముదిరాజ్, సుదర్శన్ రెడ్డి పేర్లు ముందు వరసలో ఉన్నట్టు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్ర మంత్రివర్గంలో మొత్తం ఆరుగురికి చోటు కల్పించే అవకాశం ఉన్నప్పటికీ ప్రస్తుతానికి నలుగురికే చోటు కల్పించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరో రెండు మంత్రి పదవుల భర్తీపై ఎలాంటి చర్చా జరగలేదని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.మంత్రివర్గంలో ఎస్టీకి అవకాశం కల్పించాలనే డిమాండ్ కీలకంగా వినిపిస్తోంది. దీనిపైనా చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో ఎస్టీ లంబాడా సామాజిక వర్గానికి అవకాశం కల్పించలేని పక్షంలో డిప్యూటీ స్పీకర్‌గా అవకాశం ఇస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. పీసీసీ, కార్పొరేషన్ పదవులపైనా చర్చ జరిగినట్టు తెలిసింది. మంత్రివర్గ విస్తరణ విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానానిదే తుది నిర్ణయమని పీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్ గౌడ్ స్పష్టం చేశారు. విస్తరణ, పీసీసీ పదవులు, సంక్షేమ పథకాలపై అధిష్ఠానం పెద్దలతో చర్చించామన్నారు. అన్ని విషయాలను వారికి వివరించామని అన్నారు. ఏఐసీసీ బయట ఆయన మీడియాతో మాట్లాడారు. ఏడాదిన్నర పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మల్లికార్జునఖర్గే, రాహుల్ గాంధీ వివరాలు అడిగి తెలుసుకున్నారని చెప్పారు. ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రాహుల్ చెప్పారన్నారు. రాష్ట్రంలో ఆ రెండూ అమలు అవుతున్న తీరును ఆరా తీశారని చెప్పారు. సమీకృత గురుకులాల గురించి అడిగి తెలుసుకున్నారని చెప్పారు. కార్పొరేషన్ చైర్మన్లు, బోర్డుల నియామకంపై కూడా చర్చ జరిగిందని వెల్లడించారు. త్వరలోనే అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గాలపై అధిష్ఠానంతో ఇదే చివరి సమావేశమని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## కెసిఆర్‌పై అసత్య ఆరోపణలు

### బండి సంజయ్‌పై పోలీసులకు బిఆర్‌ఎస్ ఫిర్యాదు



హైదరాబాద్ మార్చి 24,**ప్రజావినికిడి:** బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, తెలంగాణమాజీ సీఎం కేసీఆర్ దొంగ నోట్లు ముద్రించి ఎన్నికల్లో పంచాడంటూ కేంద్రం మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బిఆర్‌ఎస్ మండిపడింది. ఈ మూరకు బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని బీఆర్‌ఎస్ నేత, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రావణ్‌తో పాటు పలువురు నేతలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బీఆర్‌ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, కిషోర్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. కేంద్ర మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న బండి సంజయ్ తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్‌ను ఉద్దేశించి బీదర్‌లో దొంగ నోట్లు ప్రింటింగ్ చేసే మిషన్ ఉందంటూ చేసిన ఆరోపణలు ప్రజల మధ్య వైషమ్యాలు పెంచేలా ఉన్నాయన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని కోరారు. తాను కేంద్రమంత్రి అనే విషయం మర్చిపోయి ఎలాంటి అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న బండి సంజయ్ తీరు సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు డా. కుర్వ విజయ్ కుమార్, అశ్విన్ రావు, తదితరులు పాల్గొన్నారు.------



# మహేశ్వరరెడ్డి వర్సెస్ పొన్నం

హైదరాబాద్ మార్చి 24,**ప్రజావినికిడి:**
మీ మేనిఫెస్టో లో మూసి ప్రక్షాళన ఉంది, దానికి నిధులు ఎందుకు కేటాయించలేదు? అంటూ బిజెఎల్‌పి నేత మహేశ్వరరెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సోమవారం బడ్జెట్ పద్దులపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ మూసికి సంబంధించి నిధులు ఇస్తారా లేదా%ౌ%? హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి చెప్పాలన్నారు. మీరు మేనిఫెస్టోలో పెట్టిన మూసికి నిధులు ఇస్తారా లేదా..?, మూసి అభివృద్ధి తెలంగాణలో అంతర్భాగం కాదా? అని ప్రశ్నించారు. అనేక రాష్ట్రాల్లో కాలువల అభివృద్ధికి నిధులు ఇస్తున్నారని, గాంధీని వ్యతిరేకించే మీరు గాంధీ స్మృతివనంకి నిధులు ఇస్తారా లేదా%ౌ%? తెలంగాణ ప్రజలకు చెప్పాలన్నారు.హైదరాబాద్‌కి సంబంధించినఅంశాల్లో మీరు మేనిఫెస్టో లో పెట్టారని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకుపోతున్నమని తెలిపారు. మూసి నిర్వాసితులను బలవంతంగా ఎక్కడ తొలగించడం లేదు, వారికి పునరావాసం కల్పిస్తూ అన్ని రకాల సహకారం ఇస్తున్నామని వెల్లడించారు. హైదారాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తామని మేనిఫెస్టోలో చెప్పారు మరి నిధులు ఎందుకు కేటాయించడం లేదు? అని ప్రశ్నించారు. ఏం లేకుండానే ప్రభుత్వం మీద బట్ట కాల్చి మీద వేస్తున్నారని చెప్పుకొచ్చారు. మూసి పునరాభివృద్ధికి మీరు నిధులు కేటాయిస్తారా లేదా ..? మీరు మేనిఫెస్టో లో పెట్టిన విధంగా నిధులు ఎందుకు కేటాయించడం లేదని సూటిగా ప్రశ్నించారు.సిఎం ఈసా మూసి ఎక్కడైతే ప్రారంభమైందో అక్కడ బాపు ఘాట్ దగ్గర గాంధీ స్మృతి వనం కట్టి దేశంలోనే బాపు ఘాట్ అభివృద్ధి చేసుకోవాలని సిఎం ఆలోచన అని అన్నారు. అలా చేయడం వల్ల అక్కడ అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. ఒక నగరంలో రెండు ప్రాంతాలను కలుపుతూ నదులు పోయే ప్రాంతాల్లో అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందన్నారు. ఏదో దుర్బుద్ధి ఉందని ప్రభుత్వంను బదనం చేయడం తగదని బిజెఎల్పీ మహేశ్వరరెడ్డిపై మంత్రి పొన్నం మండిపడ్డారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 25 మార్చి 2025

## ఘనంగా నూతన యూరో కిడ్స్ స్కూల్ ప్రారంభోత్సవం..

**చేసిన జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి..!!**






ప్రజావినికిడి,(ఎల్బీనగర్): మన్సూరాబాద్ డివిజన్,శ్రీ బాలాజీ నగర్ కాలనీలో నూతన యూరో కిడ్స్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి యాజమాన్యంతో కలిసి ప్రారంభించిన అనంతరం కిడ్స్ కు స్కూల్ కు సంబంధించిన కిట్స్ ను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,ఈ ప్రాంతంలో మంచి ఆధునికత తో కిడ్స్ కు వివిధ రకాల వసతులతో,తగిన ప్రణాళికతో స్కూల్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం ఆమని, శ్రీదేవి కాలనీ వాసులు సురేందర్ రెడ్డి, వెంకటేష్,సుధీర్ రెడ్డి, మహేందర్,శ్రీశైలం, రామేశ్వరీ,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికలతో దేశం అభివృద్ధి పతంలో ముందుకు పోతుంది..

ప్రజావినికిడి, (యాదాద్రి):
భువనగిరి జమిలి ఎన్నికలతో దేశం మరింత అభివృద్ధి పతంలో ముందుకు పోతుందవి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రక్త శ్రీనివాస్ అన్నారు.ఒకే దేశము ఒకే ఎన్నిక కార్యాచరణ మూటకొండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్,ఒకే దేశం ఒకే ఎన్నిక కన్వీనర్ పల్లా జితేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు.రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ,జమిలి ఎన్నికల అభిప్రాయ సేకరణ కోసం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింధ్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జమిలి ఎన్నికలతో దేశం మరింత అభివృద్ధి పతంలో ముందుకు పోతుందన్నారు.మాజీ



రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో 2023 సెప్టెంబర్ 2న జమిలి ఎన్నికలపై ఉన్నత స్థాయి కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.లోకసభ, రాష్ట్ర శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే సాధ్యాసాధ్యాలను పరిశీలించడం దీని ప్రధాన లక్ష్యం.ఈ కమిటీ విస్తృతమైన ప్రజా,రాజకీయ అభిప్రాయాన్ని కోరింది. కమిటీ పరిశీలనలు, రాజ్యాంగ సవరణల కోసం దాని సిఫార్సులతోపాటు పాలన,వనరులు, ప్రజల మనోగతాలపై జమిలి ఎన్నికల ప్రభావ అంచనాలపై ఈ నివేదిక వివరణాత్మక సమీక్షను అందిస్తుంది.
47 రాజకీయ పార్టీలు అభిప్రాయాలను తెలిపాయి.వీటిలో 32 పార్టీలు ఏకకాల ఎన్నికలకు మద్దతు తెలిపాయన్నారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయ మూర్తులు,మాజీ ఎన్నికల కమిషనర్లు, న్యాయనిపుణులతో కమిటీ సంప్రదింపులు జరిపింది.ఏకకాల ఎన్నికల భావనను వారిలో ఎక్కువ మంది సమర్థించారు. లోక్ సభ,రాష్ట్రాల శాసన సభలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా భారత రాజ్యాంగంలోని అధికరణలు 82ఎ, 324ఎ లకు సవరణలు చేయాలని కమిటీ ప్రతిపాదించిందని తెలిపారు.లోకసభ,రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు జరిగిన 100 రోజుల్లోగా..పురపాలక సంఘాలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం. ప్రభుత్వంలోని మూడు అంచెలకూ ఒకే ఓటరు జాబితా,ఒకే ఈపీఐసీని రూపొందించాలని సిఫార్సు చేసిందని పేర్కొన్నారు.

## ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను నెరవేర్చాలి..



ప్రజావినికిడి, (ముషీరాబాద్):
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలనీ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమన్న ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రఫుల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులకు 30 వేల పెన్షన్,250 గజాల స్థలంతో పాటుగా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు.అదే విధంగా 100 ఎకరాల్లో అమరవీరుల పేరు మీద స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా కేంద్రాల్లో కూడా ఉద్యమకారుల స్మారక భవనాలను నిర్మించాలన్నారు.ఉద్యమకారుల సంక్షేమం కోసంనిధులు కేటాయించక పోవడం అత్యంత దారుణమ న్నారు.ఉద్యమ కారులనుతగిన గుర్తింపు కార్డులు,25 లక్షల బీమా సౌకర్యం, న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో టియు జేఏసీ నాయకులు కంచర్ల బద్రి,రాజేంద్రప్రసాద్, పెద్ద యాదగిరి, ఆనంద్,క్రిస్టఫర్, మాధవి,భోగే పద్మ, చంద్రన్న, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ వర్క్స అధికారులచే పర్యటించిన ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
చంపాపేట డివిజన్ పరిధిలోని శు భోదయ కాలనీ నందు ఆదివారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వాటర్ వర్క్స అధికారులచే కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి కి బస్తీవాసులు పలు సమస్యలను వివరించారు.దానిలో భాగంగా ఇట్టి కాలనీ నందు నూతన రోడ్ల నిర్మాణం కోసం రోడ్లు తవ్వడం జరిగింది అని తెలిపారు.కానీ ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచాక రోడ్లు వేయాలని,అనవసరంగా ముందే రోడ్లు తవ్వడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము అని తెలిపారు.కావున నూతన డ్రైన్స్ నిర్మాణం చేపట్టాక రోడ్లు వేయాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,ఇట్టి రోడ్లు గతంలో



మంజూరు చేయడం జరిగిందని,కానీ ఇక్కడ డ్రైన్స్ వ్యవస్థ సరిగ్గా లేదని తెలిసి తాత్కాలికంగా రోడ్డు నిర్మాణ పనులు అపి,నూతన డ్రైన్స్ నిర్మాణాలు చేశాక రోడ్లు వేద్దామని నిర్ణయం తీసుకోవడం జరిగింది అని అన్నారు.కావున ఇప్పుడు ఉన్న ఎనిమిది ఇంచుల డ్రైన్స్ స్థానంలో పన్నెండు ఇంచుల డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని అలాగే మిగిలిన మూడు గల్లీలలో ఎత్తుపల్లాలు సరిగ్గా చూసుకొని డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచాక అనంతరం నూతన రోడ్ల నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుంది అని అన్నారు.అలాగే ఈ డ్రైన్స్ పనుల్లో భాగంగా ఒక వారం,పది రోజులు కొంతమేర ఇబ్బందులు జరుగుతాయి కావున కాలనీవాసులు అధికారులకు మీ యొక్క సహాయ,సహకారాలు అందించాలని కోరారు.రాబోయే రోజుల్లోశుభోదయ కాలనీవాసులకు డ్రైన్స్ పనుల్లో శాశ్వత పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స అధికారులు రమ్యభారతి, షబ్బీర్, శ్రీహరి,శ్రీనివాస్ పలువురు ప్రజాప్రతినిధులు, సీనియర్ భారస నాయకులు,మహిళలుకాలనీవాసులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత



**ప్రజావినికిడి, (మంచిర్యాల): జన్నారం,మార్చి 24,**
జన్నారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన వాసాల అరవింద్ ఈనెల 19న కాకతీయ కాలువలో పడి మృతి చెందారు. ఘటనలో వారి కుటుంబాన్ని కరీంనగర్ పద్మశాలి ట్రస్ట్ అధ్యక్షుడు స్వర్గం మల్లేష్,ప్రధాన కార్యదర్శి అల్వ భద్రయ్య,ఆర్థిక కార్యదర్శి దూడం శ్రీనివాస్ లు పరామర్శించారు, బాధిత కుటుంబానికి 15వేలు రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో జన్నారం పద్మశాలి పట్టణ అధ్యక్షుడు, శెట్టిపల్లి కృష్ణ,వైస్ అధ్యక్షుడు రమేష్, రాజమౌళి,భాస్కర్, వేణు,తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ లకు ఏఎస్ఐ లుగా పదోన్నతి..

**పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది..**

**పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా**



ప్రజావినికిడి,(బెల్లంపల్లి):మార్చి 24,
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తూ ఏఎస్ఐ లుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిశోరే ఝా వారి కార్యాలయంలో అభినందింఛి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నాంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని, మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని,గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, తదితరులు పాల్గొన్నారు.

## కోటపల్లి,నీల్వాయి పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమీషనర్..





**ప్రజావినికిడి,(బెల్లంపల్లి):మార్చి 24,**
రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోణి మావోయిస్టు ప్రభావిత కోటపల్లి,నీల్వాయి పోలీస్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ లను చేరుకొన్న సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాలు, సరిహద్దు ప్రాంతాల వివరాలు,గతం జరిగిన సంఘటనల వివరాలు,ఈ ప్రాంతం గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా, మావోయిస్టులకు సంభందించి వారి కదలికలు ఈ ప్రాంతంలో ఉన్నాయా అని అడగడం జరిగింది.ప్రాంత లోని సానుభూతి పరులు, మిలిటెంట్స్, మావోయిస్టులకు సంభందించి వారి కదలికలు అధికారులను, సీనియర్ సిబ్బంది అడిగి తెలుసు కోవడం జరిగింది.సిబ్బంది విధుల్లో ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.సిబ్బంది తో మాట్లాడి వారి వివరాలు,చేస్తున్న విధులు ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.
సీపీ కి వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,ఎన్ ఐ బి ఇన్స్పెక్టర్ కర్ణాకర్,చెన్నూర్ రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్,నీల్వాయి ఎస్ ఐ శ్యామ్ పటేల్ ఉన్నారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి..

**జన్నారం ఎస్ఐ రాజ వర్ధన్..**



**ప్రజావినికిడి,(మంచిర్యాల): మార్చి 24, జన్నారం:**చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆదివారం రాత్రి జన్నారం మండలంలోని రోటి గూడ గ్రామంలోని విద్యార్థులకు, యువతకు స్థానిక ఎస్ఐ రాజా వర్ధన్ తెలిపారు.వారు మాట్లాడుతూ, చదువుతో అభివృద్ధి సాధ్యమని యువత చదువుపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు.రోడ్డు వెంట వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించి,తగు జాగ్రత్తలు తీసుకొని నియమాలు పాటించాలన్నారు. గంజాయి సేవిస్తూ, మద్యం మత్తులో, యువత ఆత్మహత్యలు ధోరణికి పాల్పడకూడదన్నారు. సామాజిక ఆచారాలు సైబర్ నేరాలపట్ల ప్రజలు యువకులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పోలీసులు గ్రామస్తులు విద్యార్థులుయువకులు తదితరులు పాల్గొన్నారు.

## నమ్రుత్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు..

### ఇస్లాం దైవభక్తికి సూచిక రంజాన్ ఇఫ్తార్ విందు..

**ప్రొప్రైటర్ ఇమ్రాన్ అక్బనీ,మేనేజర్ సర్వత్ నదీమ్మేనేజర్ అక్రమ్.. ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు..**

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
ముస్లింలు ప్రతి యేటా అత్యంత భక్తిశ్రద్ధలతో నెలరోజుల పాటు జరుపుకునే రంజాన్ పర్వ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఇస్లాం దైవభక్తికి నిదర్శనమని ఇమ్రాన్ అన్నారు. ఆదివారం సాయంత్రం టీకేఆర్ కమాన్ వద్ద ముస్లిం సోదరులతో కలిసి ప్రొప్రైటర్ ఇమ్రాన్ అక్బనీ మేనేజర్ సర్వత్ నదీమ్ పాల్గొన్నరు.అనంతరం వారు మాట్లాడారు. తెలంగాణ గడ్డ భిన్న సంస్కృతులకు పుట్టినిల్లని,అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఈ ప్రాంతంలో




జీవనం సాగిస్తుంటారని అభిప్రాయపడ్డారు. కులాలకు,మతాలకు అతీతంగా పర్వదినాలను జరుపుకోవడం ఇక్కడ ప్రజల సంస్కృతి అని, ఇఫ్తార్ విందు ల్లో పాల్గొనడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. సాదిక్ ఇఫ్తార్ ఏర్పాటు



చేయడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలోప్రొప్రైటర్ ఇమ్రాన్ అక్బనీ,మేనేజర్ సర్వట్ నదీమ్,మేనేజర్ అక్రమ్ ఫ్రెండ్స్ మొహ్మద్ నసీరుద్దీన్, మొహమ్మద్ ఆసిఫ్ ఖాన్,నవాబ్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## పోలీసుల విచారణకు హాజరైన యాంకర్ శ్యామల



హైదరాబాద్ మార్చి 24,**ప్రజావినికిడి:**:బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేసినందుకు పలువురి యూట్యూబర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యాంకర్ శ్యామల న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు శ్యామల. అయితే విచారణకు వచ్చిన యాంకర్ నుంచి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఒక సామాజిక కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాంకర్ శ్యామలపై పంజాగుట్ట పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణకు రావాల్సిందిగా గతంలో పోలీసులు ఒకసారి నోటీసులు ఇచ్చారు. ఆ నోటీసులకు ఆమె స్పందించలేదు. ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో పిటిషన్ వేశారు. అలాగే క్వాష్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు.. ఆమెకు ముందస్తు బెయిల్ ఇచ్చారు. శ్యామలను అరెస్టు చేయవద్దని, నోటీసులు ఇచ్చి విచారించాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. అలాగే సోమవారం పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని హైకోర్టు చెప్పిన నేపథ్యంలో ఉదయమే శ్యామల విచారణకు వచ్చారు.

## సువార్తికులు చిలుకూరి బాలరాజు కు సైకిల్ బహుకరణ

**సూర్యాపేట** మార్చి 24,**ప్రజావినికిడి:** శాంతినగర్ సూర్యాపేట బిషప్ దుర్గం ప్రభాకర్ నివాసం నందు ప్రేమ స్వరూపి మినిస్ట్రీ హైదరాబాద్ వ్యవస్థాపకులు డా. పాల్ విశ్వనాథం ఇటీవల కాలంలో సువార్తికులు చిలుకూరి బాలరాజు సైకిల్ పై సువార్త కు వెళ్లి వస్తుండగా యాక్సిడెంట్ అయి కోమాలోకి వెళ్లిన వ్యక్తినీ హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో చేర్పించగా రెండు రోజుల తరువాత చనిపోయినాడని మార్చురిలోకి డాక్టర్స్ పంపించగ, డాక్టర్స్ పోస్ట్ మరం చేస్తుండగా యేసుక్రీస్తు దయవలన తిరిగి లేచినడనీ, గత 20 సంవత్సరాలనుండి సువార్త చేస్తున్నా బాలరాజు సైకిల్ పూర్తిగా నుజ్జు నుజ్జు అయ్యి పాడై పోగ, సువార్త కు తిరగటానికి తీవ్ర ఇబ్బంది పడడంతో పాస్టర్ రెవ టి. కిరణ్ బాబు గ్రామం హస్లా తండా, ఆత్మకూర్ యస్ మండలం వారు డా. పాల్ విశ్వనాథం ద్రుష్టి కి తీసుకెళ్లగా వారు రూ. 6200 /- పెట్టి సైకిల్ కోని ఇచ్చి బహుకరణ చేయమణి పంపించగా సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం ప్రభాకర్, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్ ల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో



రెవ. పి. వి. బోయాజ్, పాస్టర్ బాణాల సైమన్ తదితరులు పాల్గొన్నారు.

## నా సస్పెండ్‌పై ఎందుకు బులెటెన్ విడుదల చేయలేదు

**జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ లోపలకు వెళ్లకుండా అడ్డుకున్న మార్షల్**

**కాంగ్రెస్ పాలనకు పరాకాష్ట**

**ప్రజాధనం వృథా చేస్తున్న మంత్రులు**


**: మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి**



హైదరాబాద్, మార్చి 24,**ప్రజావినికిడి:** తన సస్పెండ్‌పై ఎలాంటి బులెటిన్ విడుదల ఎందుకు విడుదల చేయలేదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ దుర్మార్గపు పాలనకు ఇది ఒక నిదర్శనమని ఆయన ఆరోపించారు. సోమవారం ఆయన శాసనసభ సమావేశాలను ఇష్టారీతిన నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఈనెల 27 వరకు బడ్జెట్ అసెంబ్లీకి వచ్చారు.. అయితే సభ లోపలికి వెళ్లకుండా చీఫ్ మార్షల్ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నన్ను ఏ కారణంతో సస్పెండ్ చేశారు. దీనిపై ఇప్పటివరకు ఎలాంటి బులెటిన్ విడుదల చేయలేదు. సస్పెండ్ చేశారో లేదో కనీసం ఆధారాలు లేవు. బులెటిన్ ఇస్తే నేను రానని తెలిపారు. లేదంటే సభాపతిని కలుస్తానని పేర్కొన్నారు. నేను కోర్టుకు వెళ్తానన్న భయంతో బులెటిన్ ఇవ్వట్లేదని ఆరోపించారు. ఎలాంటి రాజ్యాంగ విలువలు, నిబంధనలు పాటించకుండా సమావేశాలను నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అరాచకత్వానికి ఇది పరాకాష్ట అన్నారు. మంత్రులు జవాబివ్వలేక ప్రశ్నోత్తరాలు రద్దు చేస్తున్నారు.' అని జగదీశ్ రెడ్డి దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా మంత్రులు దావత్‌లకు కూడా ప్రభుత్వ హెలికాప్టర్లలో వెళ్తున్నారని జగదీశ్‌రెడ్డి విమర్శించారు. ఒక గంట ప్రయాణానికి కూడా హెలికాప్టర్‌లో వెళ్లడం అవసరమా అని ప్రశ్నించారు. నిన్న జాన్‌పాడ్‌లో దావత్‌కు కూడా జానారెడ్డి హెలికాప్టర్‌లో వచ్చారని చెప్పారు. అసెంబ్లీలో ప్రశ్నలకు సమాధానం చెప్పలేక క్వశ్చన్ అవర్ రద్దు చేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలపై శాసనసభలో లేవనెత్తిన ప్రశ్నలకు జవాబు లేదని ఆరోపించారు. ఈ ప్రభుత్వ దుర్మార్గపు చర్యల వలన చనిపోయిన వారి కుటుంబాలు ఎంతో ఇబ్బందులు పడుతున్నాయని చెప్పారు.

## పట్టపగలే లాయర్ హత్య

### నగరంలో వరుస హత్యలపై హడల్



హైదరాబాద్ మార్చి 24,**ప్రజావినికిడి:** నగరంలో వరుస హత్యలు కలకలం రేపుతున్నాయి. ఆదివారం ఓ వ్యక్తిని పాత కక్షల నేపథ్యంతో దారుణంగా నరికి చంపిన సంగతి తెలిసిందే. ఈ ఘటన మరువక ముందే సోమవారం ఉదయం పట్టపగలు మరో దారుణం చోటు చేసుకుంది. అందరూ చూస్తుండగా ఓ లాయర్ దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకెళ్తే.. చంపాపేట డివిజన్ ఐఎస్ సదన్‌లో సోమవారం ఉదయం ఓ లాయర్ దారణహత్యకు గురయ్యాడు. అంబేద్కర్‌వాడలో న్యాయవాది ఇజ్రాయెల్‌ను దస్తగిరి అనే వ్యక్తి కత్తితో పొడిచాడు. తీవ్రగాయాల పాలైన అతడిని వెంటనే అపోలో ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ లాయర్ ఇజ్రాయెల్ మృతి చెందాడు. అడ్వకేట్ ఇజ్రాయెల్ ఇంట్లో ఓ మహిళ కిరాయికి ఉంటున్నది. ఆమెను దస్తగిరి అనే ప్రైవేటు ఎలక్ట్రీషియన్ గతకొంతకాలంగా వేధిస్తున్నాడని ఇజ్రాయెల్‌ను ఆశ్రయించింది. దీంతో బాధితురాలి తరఫున ఇజ్రాయెల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న దస్తగిరి లాయర్ ఇజ్రాయెల్‌పై కక్షపెంచుకున్నాడు. నాపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తావా? అంటూ దస్తగిరి సోమవారం ఉదయం అడ్వకేట్‌పై దాడిచేసి హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదుచేసి నిందితుడిన అదుపులోకి తీసుకున్నారు. పట్టపగలు అందరూ చూస్తుండగా ఈ దారుణం చోటు చేసుకోవడంతో స్థానికులు భయంతో హడలెత్తిపోయారు.

## బెట్టింగ్ యాప్‌ల ఓనర్లకు ఉచ్చు





హైదరాబాద్ మార్చి 24,**ప్రజావినికిడి:** బెట్టింగ్ యాప్స్ కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ కేసు విచారణలో పోలీసులు రూటు మార్చినట్లు సమాచారం అందుతోంది. తాజాగా బెట్టింగ్ యాప్ నిర్వాహకులు, బెట్టింగ్ యాప్ కంపెనీలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వారిని ప్రధాన నిందితులుగా చేర్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా యజమానులను టార్గెట్ చేసి చర్యలు చేపట్టిన పోలీసులు మొత్తం 19 మంది యాప్ ఓనర్ల పైన కేసులు నమోదు చేశారు. జంగిల్ రమ్మీ డాట్ కాం, ఎ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్ విన్, వి బుక్, తాజ్ 77, ధని బుక్ 365, వి వి బుక్, మామ 247, ఎస్ 365 జై 365, తెలుగు 365, జెట్ ఎక్స్, పరి మ్యాచ్, తాజ్ 777 బుక్, ఆంధ్ర 365 యజమానుల పైన కేసులను నమోదు అయ్యాయి. ఇక ఇల్లీగల్ బెట్టింగుకు నిర్వాహకులే బాధ్యులని ప్రాథమిక ఆధారాలను పోలీసులు సేకరించారు. ఈ కేసులో వారిని కూడా నిందితులుగా చేర్చి మియాపూర్ కో ర్టు లో మెమో దాఖలు చేశారు. ఈ కేసులో యాప్‌ల యజమానుల ను కూడా విచారించాలని పోలీసులు భావిస్తున్నారు. బెట్టింగ్ యా ప్స్ ప్రమోషన్ చేసిన వాళ్ళ స్టేట్మెంట్ రికార్డు చేస్తున్న పోలీసులుఈ బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ చేసిన వారిని చార్జిషీట్లో సాక్షులుగా చే ర్చే అవకాశం ఉందని తెలు స్తోంది. ఏదేమైనా ఈ బెట్టింగ్ యాప్స్ కేసులో ఇప్పుడు యాప్‌ల యజమానుల మెడకు గట్టిగానే ఉచ్చు బిగుస్తోంది. ఇకపై బెట్టిగ్ యాప్ కంపెనీలపైనే చర్యలుంటాయట. లింక్ డౌన్‌లోడ్ చేసుకోండి, ఆడండి.. లక్షలు గెలుచుకోం డి అం టూ బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేసిన, విప రీతంగా ప్రచా రం క ల్పించి సెలబ్రిటీలు మాత్రం ఈ కేసుల్లో కేవలం సాక్షులేనట. బె ట్టింగ్ యాప్ కేసులో వాటిని ప్రమోట్ చేసిన ప్రముఖులం తా ఇక పై సాక్షులుగా మారబోతున్నారట. అలా సాక్షులుగా మారితే అలా వచ్చి, ఇలా సాక్ష్యం చెప్పి వెళ్లిపోతారంతే. ఇక సీన్ అంతా బెట్టింగ్ యాప్ కంపెనీలపై నడుస్తుంది. చర్యలన్నీ వారిపైనే ఉండబోతున్నాయట. ఇప్పటికే, ఈ బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోషన్ చేసినటువంటి కేసులో మొత్తం 11 మంది పైన మొదట కేసులు నమోదు చేసిన పంజాగుట్ట పోలీసులు వారికి నోటీసులు ఇచ్చి వారిని విచారిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ కేసులో పోలీసుల విచారణ ఆ తర్వాత మియాపూర్ పోలీస్ స్టేషన్లో కూడా విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రణీత, నేహా శర్మతో సహా మొత్తం 25 మంది పైన పోలీసులు కేసు నమోదు చేశారు. '

ఇదే సమయంలో కొందరు నందమూరి బాలకృష్ణ ,ప్రభాస్ ,గోపీచంద్ తదితరులపైన కూడా బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ చేసినట్టు ఫిర్యాదులు చేశారు. ఇక ఈ కేసులో ఇప్పటికే నోటీసులు ఇచ్చి సెలబ్రిటీలను పంజాగుట్ట పోలీసులు విచారణ చేస్తున్నారు. తాజాగా సోమవారం యాంకర్ శ్యామల విచారణకు హాజరయ్యారు. మీడియాతో మాట్లాడుతూ బెట్టింగ్ మోసానికి పాల్పడిన వారిని పట్టుకునేందుకు పూర్తిగా సహకరిస్తామన్నారు. ఈ మాటల వెనుక పరమార్థం కూడా అదేనట. అయితే ఇలా బెట్టింగ్ కేసులో సెలబ్రిటీలను సాక్షులుగా మార్చడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కేసుపై కెఎపాల్ తన స్టైల్‌లో రియాక్ట య్యారు. 72 గంటల్లోపు ఆ సెలబ్రిటీలను అరెస్ట్ చేయకపోతే సుప్రీం కోర్టుకు సైతం వెళ్తానంటున్నారు. బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేసి, 980 మంది ప్రాణాలు తీసి, ఇప్పుడు క్షమించండి అంటే కుదరదు. బెట్టింగ్ ప్రమోషన్‌లో సంపాదించిన కోట్ల రూపాయలు ప్రజలకు పంచాలని డిమాం డ్ చేస్తున్నారు. ఇలా మొత్తానికి సెలబ్రిటీల మెడకు చుట్టుకుందనుకున్న బెట్టింగ్ ప్రమోషన్ కేసులో ఏం జరిగిందో ఏమోకానీ ఫోకస్ ఇప్పుడు సంస్థలపైకి మళ్లింది.

## రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువు

### ఎంఎంటీఎస్ ఘటనపై బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతోనే ఘటనలని మండిపాటు



హైదరాబాద్ మార్చి 24,**ప్రజావినికిడి:** మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మహిళలకు రోజురోజుకూ రక్షణ లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన పట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైల్వే ఎస్పీ చందన దీప్తితో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. తనను రక్షించుకునేందుకు రైలు నుంచి దూకిన యువతి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని రైల్వే ఎస్పీ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై అత్యాచార ఘటనలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయని, ఎక్కడా భద్రత లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్, మెట్రో రైలులో కూడా వేధింపులు జరగటం బాధాకరమని, ఇప్పటికైనా లోకల్ రైల్‌ల్లోనూ భద్రతను పెంచాలని ఆమె డిమాండ్‌చేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని తాము పదేపదే చెబుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని కవిత డిమాండ్ చేశారు.

## ఎంఎంటీఎస్ ట్రైన్ లో అత్యాచార యత్నం నుండి తప్పించుకోవడానికి ట్రైన్ లో నుండి దూకిన బాధితురాలిని గాంధీ ఆసుపత్రిలో పరామర్శించిన

### మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి.. వి.శ్రీనివాస్ గౌడ్..ఎమ్మెల్యే కోవా లక్ష్మి..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):** ఎంఎంటీఎస్ ట్రైన్ లో బాధితురాలిపై అత్యాచార యత్నం జరిగింది.రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైంది.మహిళ కోచ్ లోకి నిందితుడు ప్రవేశించి అత్యాచార యత్నం చేశాడు.ఆగంతకుడి నుండి తప్పించుకునేందుకు బాధితురాలు ట్రైన్ నుండి కిందకు దూకింది.అమ్మాయికి గాయాల పాలై చికిత్స జరుగుతుంది.బస్సులో,ట్రైన్స్ లో కూడా మహిళలలకు భద్రత కరువైంది.మహిళలపై అత్యాచారం కేసులు, క్రైమ్ రేట్ 22 శాతం పెరిగినట్లు నివేదికలు చెప్తున్నాయి.మహిళల భద్రతపై రాష్ట్ర పోలీసులు చర్యలు తీసుకోవాలి.బాధితురాలిను ప్రభుత్వం ఆదుకోవాలి. రాష్ట్రంలో షీ టీమ్స్ ఏమి చేస్తున్నాయి.

కమాండ్ కంట్రోల్ సెంటర్ ను రాజకీయ వేదిక చేశారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ పోలీసులకు వదిలేయాలి.లక్ష కెమెరాలు కమాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షణ చేయవచ్చు..కానీ సెక్రటేరియట్



లో జరగాల్సిన కార్యకలాపాలు కమాండ్ కంట్రోల్ లో చేస్తున్నారు.కమాండ్ కంట్రోల్ ను పోలీసులకు కి అప్పగించి, శాంతి భద్రతలు కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం.మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్..రాష్ట్రంలో అందాల పోటీ లు కాదు.. మహిళలకు భద్రత కల్పించాలి.ఓ తల్లి తన కూతుళ్లు భద్రంగా ఉండాలి అని కోరుకుంటుంది, అందాల పోటీ కోరుకోవడం లేదు.బాధితురాలి పండ్లు మొత్తం ఉడిపోయాయి.ఇప్పటి వరకు



డెంటల్ డాక్టర్ కూడా రాలేదు.బాధితురాలికు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో వైద్యం అందించాలి.దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఉంది. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నేరాలను నియంత్రించాలి.బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి. నిందితుడిని పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాలి.

### పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీపై అధికారుల విచారణ

## పరీక్షా కేంద్రం చీఫ్ గోపాల్, డిపార్ట్‌మెంట్ అధికారి సస్పెండ్

హైదరాబాద్ మార్చి 24,**ప్రజావినికిడి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే తొలి పరీక్ష రోజే.. ఎగ్జాం ప్రారంభమైన 10 నిమిషాలకే తెలుగు ప్రశ్నపత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లీకేజ్ వ్యవహారంపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. నకిరేకల్ గురుకుల పాఠశాలలో తెలుగు ప్రశ్నపత్రం లీకైనట్లు అధికారులు ఇప్పటికే గుర్తించారు కూడా. అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని తొలుత తేల్చినా.. పోలీసులు విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకున్నప్పటికీ పరీక్ష సెంటర్లోకి ఫోన్ ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో ఇద్దరు అధికారులను విధుల నుంచి తొలగించారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్‌ను, డిపార్ట్‌మెంటల్ అధికారి రామ్మోహన్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. పరీక్ష కేంద్రం ఇన్విజిలేటర్‌గా ఉన్న టీజీటీ సుధారాణిని కూడా సస్పెండ్ చేశారు. అంతేకాకుండా ప్రశ్నాపత్రం ఇచ్చిన విద్యార్థిని కూడా డీబార్ చేశారు. ఇప్పటికే ప్రశ్నపత్రం లీక్ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల్లో ఓ బాలుడు, జిరాక్స్ కేంద్రం నిర్వాహకుడు ఉన్నారు. పరీక్ష జరుగుతున్న గది వద్దకు బాలుడు గోడ దూకి వచ్చినట్లు తెలుస్తుంది. అనంతరం విద్యార్థి పరీక్ష రాస్తుండగా కిటికీలో నుంచి ప్రశ్నపత్రం ఫొటో తీసి, అనంతరం ఈ ప్రశ్నపత్రం కాపీని ఆ బాలుడు జిరాక్స్ కేంద్రంలో ఇచ్చినట్లు సమాచారం. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల నుంచి 5 సెల్‌ఫోన్లు, జిరాక్స్ యంత్రం, కంప్యూటర్ స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు తన ప్రమేయం లేకపోయినా డిబార్ చేశారని బాధిత విద్యార్థి ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు పరీక్షలు రాసే అవకాశం ఇవ్వాలని, తానేం తప్పుచేశానని లబోదిబోమని విలపిస్తున్నాడు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# రైలు నుంచి దూకిన యువతి... హైదరాబాద్‌లో భద్రతపై కేటీఆర్ ఆందోళన

**యువకుడు అత్యాచారయత్నం చేయడంతో ఎంఎంటీఎస్ నుండి దూకిన యువతి**

**గాయపడి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతి**

**నగరంలో నేరస్థులు దారుణాలకు పాల్పడేందుకు వెనుకడటం లేదన్న కేటీఆర్**



**హైదరాబాద్ మార్చి 24,ప్రజావినికిడి:** నగరంలో పట్టపగలు నేరస్థులు దారుణాలకు పాల్పడేందుకు వెనుకాడటం లేదని, ఇందుకు ఎంఎంటీఎస్ రైలు నుంచి ఒక యువతి దూకిన ఘటనే నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అత్యాచారయత్నం నుంచి తప్పించుకోవడానికి ఓ యువతి కదులుతున్న రైలు నుంచి దూకవలసి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ వార్త తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళనకరమని కేటీఆర్ అన్నారు.

ఈ ఘటనపై త్వరితగతిన దర్యాప్తు జరిగేలా చూడాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను డిమాండ్ చేస్తున్నానని 'ఎక్స్' వేదికగా ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పోలీసులు, తెలంగాణ మహిళా-శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ బాధితురాలికి అవసరమైన సహాయం అందించాలని సూచించారు.

ఈ అంశం రైల్వేల పరిధిలో ఉన్నప్పటికీ, ఈ సంఘటన రాష్ట్ర ప్రభుత్వానికి ఒక మేల్కొలుపు అని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా ఉన్నట్లు ఈ ఘటన ద్వారా వెల్లడవుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. నేరస్థులు పట్టపగలు దారుణమైన నేరాలు చేయడానికి ఎందుకు భయపడటం లేదని ఆయన ప్రశ్నించారు. అనంతపురం జిల్లాకు చెందిన యువతి సికింద్రాబాద్ నుంచి మేడ్చల్‌కు ఎంఎంటీఎస్ రైలులో వెళుతోంది. ఆమె మహిళల కోచ్ ఎక్కింది. ఆమె ఒంటరిగా ఉండటాన్ని గమనించిన ఓ యువకుడు అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఘటన జరిగినప్పుడు బోగీలో ఆమె ఒక్కతే ఉండటం గమనించి యువకుడు అత్యాచారయత్నం చేశాడు. దీంతో ఆమె కొంపల్లి సమీపంలోని రైలు బ్రిడ్జి వద్ద కిందకు దూకింది. గాయపడిన ఆమెను పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# తానా సదస్సుకు సీఎం రేవంత్‌కు ఆహ్వానం



**హైదరాబాద్,మార్చి 24,ప్రజావినికిడి:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా కాన్ఫరెన్స్ అమెరికాలో జూలై 3 నుంచి 5 వరకు జరగనున్నది. ఇందుకోసం ప్రముఖులును ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు సిఎం రేవంత్‌ను కూడా తానా ప్రతినిధులు ఆహ్వానించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి 24 వ తానా సదస్సుకు ఆహ్వానించారు.

# నేటినుంచి రెండురోజులు కలెక్టర్ల సదస్సు

**ప్రభుత్వం పథకాలు...వివిధ అంశాలపై చర్చ -ప్రారంభ ఉపన్యాసం చేయనున్న సిఎం చంద్రబాబు**




**అమరావతి, మార్చి 24,ప్రజావినికిడి:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు చేరవేసేందుకు మరింత పకడ్బందీగా ముందుకు తీసుకుని వెళ్లాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ క్రమంలో రెండురోజుల పాటు అమరావతిలో కలెక్టర్ల సదస్సు నిర్వహించనుంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల సదస్సు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం భావించింది.. దీనిలో భాగంగా ఇప్పటికే కుటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక రెండు సార్లు కలెక్టర్ల సదస్సు నిర్వహించిన ప్రభుత్వం.. రెండు రోజులు పాటు మరోసారి సదస్సు నిర్వహిస్తోంది.. వచ్చే ఏడాది నాటికి 15 శాతం వృద్ధి సాధనే లక్ష్యంగా మంగళ, బుధవారాల్లో రెండు రోజుల పాటుకలెక్టర్ల సదస్సు నిర్వహించనుంది. ఇందులో వివిధ పథకాల అమలు, శాంతిభద్రతలు, వేసవి తాగునీటి సమస్య మొదలు అనేక అంశాలను చర్చించనున్నారు. సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ సదస్సు జరగనుంది.. గతానికి భిన్నంగా కలెక్టర్ల సదస్సు నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే వేసవి కాలంలో తాగునీటి సమస్య, పశుగ్రాసం, పశువులకు తాగునీటి లభ్యత, సీజనల్ వ్యాధుల నివారణ, ఉపాధి హామీ పథకం పనులు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. పి.ఫోర్ కార్యక్రమంపై ప్రత్యేక చర్చ జరగనుంది.. రాష్ట్రంలో రాబోయే ఆరు నెలల్లో తీసుకోవాల్సిన చర్యలు.. పాలనలో మార్పులు.. పీ 4 సంక్షేమ పథకాలు ప్రధాన అజెండాగా రెండు రోజుల పాటు- కలెక్టర్ల సమావేశం జరగనుంది. పీఎం సూర్య ఘర్ పేరుతో ప్రతి నియోజకవర్గంలో 10 వేల ఇళ్లపై రూఫ్ టాఫ్ లు ఏర్పాటు- చేయడంపై కూడా ప్రభుత్వం ఈ సదస్సులో ఫోకస్ పెట్టింది.. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు కార్యాచరణ పై నివేదికలు సిద్ధం అయ్యాయి. 15 శాతం వృద్ధే లక్ష్యంగా రానున్న ఏడాది కాలానికి రాష్ట్రంలోని 26 జిల్లాల కార్యాచరణ ప్రణాళికలను రెండు రోజుల పాటు- అమరావతిలో జరిగే కలెక్టర్ల సమావేశంలో ఆవిష్కరించనున్నారు.. రెండు రోజుల ఈ సమావేశంలో మొదటి రోజు 9,రెండో రోజు 17 జిల్లాల కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తారు.. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రజెం-టె-షన్ ఇవ్వనున్నారు.. ప్రతి జిల్లాకు 20 నిమిషాలు కేటాయించారు.. ఇందులో 10 నిమిషాలు కార్యాచరణ ప్రెజెంటేషన్, ఐదు నిమిషాలు సమస్యల వివరణ, ఇంకో ఐదు నిమిషాలు వాటిపై చర్చించనున్నారు.. తమ జిల్లాల్లో వివిధ సమస్యలను కలెక్టర్లు ప్రభుత్వ దృష్టికి తీసుకురానున్నారు. మొదటి రోజు భూముల వ్యవహారాలు, భూ సర్వేపై సీపీఎల్ఏ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. ఇప్పటికే రాష్ట్రంలో గత 5ఏళ్ల అనేక అక్రమాలు జరిగాయని భావించిన ప్రభుత్వం.. భూ అక్రమాలు చోటు- చేసుకున్న జిల్లాలలో జిల్లా ఇంచార్జ్ మంత్రులు నుండి నివేదికలను గత సమావేశంలో కోరారు.. ఈ సమావేశంలో వాటిపైన చర్చిం చనున్నారు.. వీటితో పాటు- నగర వనాలు, పచ్చదనం, ఎకో టూరిజంవంటి అంశాలపై అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. సంక్షేమ పథకాల అమలుపై ఆయా శాఖల కార్యదర్శుల ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. పీ4 కార్యక్రమంపై ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి వివరించనున్నారు..ఇక, వేసవి కాలంలో తాగునీటి సమస్య, పశుగ్రాసం, పశువులకు తాగునీటి లభ్యత, సీజనల్ వ్యాధుల నివారణ, ఉపాధి హామీ పథకం పనులు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. మరోవైపు, సీఎం చంద్రబాబు కీలకంగా భావిస్తున్న పీఎం. సూర్య ఘర్ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో పది వేల రూఫ్-టాప్ సోలార్ ప్యానళ్ల ఏర్పాటు- ప్రణాళిక పై ఇంధన శాఖను కూడా నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికే విజయానంద్ ప్రజెంటేషణ్ ఇవ్వనున్నారు. తన తొమ్మిది నెలల పరిపాలన తీరుతెన్నులపై ప్రజాభిప్రాయాన్ని ఈ సమావేశంలో ముఖ్యమంత్రి వివరించనున్నారు. రెండో రోజు సాయంత్రం 5 గంటల తరువాత గంట సేపు శాంతిభద్రతల పై చర్చించనున్నారు. సీఎం ముగింపు ఉపన్యాసం చేయనున్నారు.. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం సీరియస్ గా దృష్టి పెడుతోంది.. గంజాయి.. మాదక ద్రవ్యాలు.. డ్రగ్స్ ఇలాంటి వాటి విషయంలో సీరియస్ యాక్షన్ ఉండాలని ఎస్పీలకి సీఎం దిశా నిర్దేశర చేయనున్నారు...

# అక్రిడేషన్లు మరో 3నెలలు పొడిగింపు

**హైదరాబాద్,మార్చి 24,ప్రజావినికిడి:**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో మూడు నెలల పాటు పొడిగించారు. ఈ మేరకు సమాచారశ్శాఖ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 30వ తేదీతో ముగియనున్న అక్రిడేషన్ కార్డుల కాల పరిమితిని జూన్ 30వ తేదీ వరకు పొడిగించారు. అక్రిడేషన్ కార్డుల గడువును పొడిగించడం ఇది నాలుగోసారి. ఇప్పటికే అక్రిడేషన్ల పరిమితి, విధివిధానాలపై ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి ఓ నివేదిక సమర్పించారు.

# అమెరికాలో తెలుగు యువకుడి దారుణం

**ఉద్యోగం పోవడంతో యువకుడి ఆత్మహత్య**



**విజయవాడ,మార్చి 24,ప్రజావినికిడి:**అమెరికాలో ఉంటూ ఉద్యోగం పోయిందనే బాధతో, ఆర్థిక ఇబ్బందులతో ఓ తెలుగు యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని మృతదేహాన్ని స్వదేశంకు తీసుకువచ్చేందుకు విరాళాలు కావాలని అతని సోదరుడు పెట్టిన పోస్టుతో ఈ విషయం బయటకు వచ్చింది. కృష్ణ జిల్లా గుడివాడ రూరల్ దొండపాడుకు చెందిన అభిషేక్ కొల్లి, అతని సొందరుడు అరవింద్‌తో కలిసి పదేళ్ల క్రితం అమెరికా వెళ్లి అక్కడ ఉద్యోగం చేస్తున్నారు. ఏడాది కిందట అతనికి వివాహం జరిగింది. భార్యతో కలిసి అరిజోనా రాష్ట్రం ఫీనిక్స్‌లో ఉంటున్నాడు. అయితే ఇటీవల కాలంలో అభిషేక్ ఉద్యోగం పోయింది. దీంతో ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి. ఆ ఇబ్బందులు తట్టుకోలేక.. డిప్రెషన్‌లోకి వెళ్లిన అతను శనివారం ఇంటి నుంచి వెళ్లి మళ్లీ తిరిగి రాలేదు. దీంతో అభిషేక్ భార్య ఆందోళన చెంది.. చుట్టుపక్కల వాళ్లకు సమాచారం ఇచ్చింది. దీంతో అంతా కలిసి గాలించారు. ఈ క్రమంలో పోలీసులు ఫిర్యాదు చేయడంతో వాళ్లు, వాలంటీర్లతో చుట్టుపక్కల అంతా గాలించారు. చివరకు అభిషేక్ మరణాన్ని అతని సోదరుడు అరవింద్ ధృవీకరించాడు. తన సోదరుడు అభిషేక్ మృతదేహాన్ని ఇండియా తీసుకుపోయేందుకు అరవింద్ గో ఫండ్ మీలో విరాళాలు సేకరిస్తున్నాడు.

# పాన్‌కేక్ షాప్ ప్రారంభోత్సవం..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
మన మన్సూరాబాద్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు, సోదరుడు శ్రీకాంత్ యాదవ్ సహారా ఎస్టేట్స్ గేట్-1 బస్టాప్ దగ్గర ఏర్పాటు చేసిన వాఫ్ఫల్స్ అలాగే పాన్‌కేక్‌లుషాప్ ప్రారంభోత్సవంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వారి వ్యాపారం బాగా జరగాలని,ప్రజలకు నాణ్యమైన పదార్థాలు అందించాలని కోరుకుంటున్నాను.


# ఉత్తరాంధ్రకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ...

**మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఒప్పందం**

**ఏపీకి వస్తున్న ప్రముఖ విద్యా సంస్థ**

**ఏపీలో ఇంటర్నేషనల్ వర్సిటీ ఏర్పాటుకు ముందుకొచ్చిన జీఎన్ యూ**

**రూ.1300 కోట్ల పెట్టుబడి పెట్టనున్న అంతర్జాతీయ విద్యా సంస్థ**



**అమరావతి,మార్చి 24,ప్రజావినికిడి:**
రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉత్తరాంధ్రలో ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జార్జియా నేషనల్ యూనివర్సిటీ (%+చీఖ%) ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ %SEU (GNU%)తో అవగాహన ఒప్పందం కుదిరింది. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో జీఎన్ యూ, ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం ఉత్తరాంధ్రలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ స్థాపించడానికి %GNU% సుమారు రూ. 1,300 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ ఒప్పందంతో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందడంతోపాటు 500 మందికి ఉపాధి లభిస్తుంది. అంతర్జాతీయ విశ్వవిద్యాలయ స్థాపనకు మద్దతుగా పెట్టుబడి, సాంకేతికత, ప్రణాళిక రూపకల్పన, ఎక్విప్ మెంట్ లలో %GNU% బలాలను ఉపయోగించుకోవడం ఈ సహకారం లక్ష్యం. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... జార్జియన్ నేషనల్ యూనివర్సిటీతో ఈ ఒప్పందం మన విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతోపాటు ఏపీ విద్యారంగాన్ని ప్రపంచపటంలో నిలిపేందుకు దోహదపడుతుందని అన్నారు. ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు అందుతాయని తెలిపారు. ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దాలన్న మా ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతకు ఈ ఒప్పందం నిదర్శనమని అన్నారు.

2002లో స్థాపించబడిన జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ %SEU% జార్జియాలో అతిపెద్ద యూనివర్సిటీగా అవతరించడమేగాక, అంతర్జాతీయంగా పేరెన్నికగన్న డైనమిక్ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా ఉంది. 1,100 మందికి పైగా నైపుణ్యం కలిగిన అధ్యాపక సిబ్బందిని కలిగి ఉన్న ఈ యూనివర్సిటీలో విద్యనభ్యసించిన సుమారు 52,500 మంది పూర్వవిద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా వివిధరంగాల్లో స్థిరపడ్డారు. ఈ కార్యక్రమంలో జీఎన్ యూ వ్యవస్థాపకుడు, రెక్టార్ డాక్టర్ గియా కావ్టెలిష్విలి, విద్యావ్యవహారాల వైస్ రెక్టార్ ప్రొఫెసర్ జార్జ్ గవ్రాడ్జే, అడ్మినిస్ట్రేటివ్ ఎఫైర్స్ వైస్ రెక్టార్ డాక్టర్ గొడెర్జి బుచాష్విలి, ఫైనాన్స్ అండ్ రిసోర్సెస్ వైస్ రెక్టార్ లెవాన్ కలందరిష్విలి, ఇండియా ఆపరేషన్స్ అండ్ అడ్మిషన్స్ డైరక్టర్ జొన్నలగడ్డ వివేకానంద మూర్తి, ఆత్మీయ ఎడ్యుకేషన్ ఫౌండర్, ఛైర్మన్ హష్మిక్ వాఘేలా, సిఇఓ చిరాగ్ వాఘేలా, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీ కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్తా, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# వీటీ15పై వరుణ్‌తేజ్ ఆశలు

## హార్రర్, కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో మూవీ




టాలీవుడ్ యాక్టర్ వరుణ్ తేజ్ నటిస్తోన్న తాజా చిత్రం వీటీ15. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే కొరియన్ కనకరాజు (వీటీ15 వర్కింగ్ టైటిల్) ఫస్ట్ లుక్ షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఇండో-కొరియన్ హార్రర్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్. ఈ మూవీ సోమవారం పూజా కార్యక్రమాలతో హైదరాబాద్‌లో ఘనంగా మొదలైంది. మేర్లపాక గాంధీ, క్రిష్, హీరోయిన్ రితికానాయక్ ఇతర టీం మెంబర్స్ సమక్షంలో ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ చిత్రాన్ని టాప్ ప్రొడక్షన్ హౌస్ యూవీ క్రియేషన్స్ ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ తెరకెక్కిస్తోంది. మేర్లపాక గాంధీ వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. ఈ డైరెక్టర్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. కాగా వీటీ 15 ఫస్ట్ లుక్‌లో డ్రాగన్ డిజైన్ ఉన్న జాడిపై కోడ్ లాంగ్వేజ్‌తో ఉన్న క్లాత్ మంటలు అంటుకొని అనుమానాస్పదంగా కనిపిస్తుండగా.. సస్పెన్స్, కామెడీ ఎలిమెంట్స్‌తో కూడిన కథతో సినిమా ఉండబోతుందని హింట్ ఇచ్చేస్తుంది. ఇక వేట హాస్యాస్పదంగా మారితే అంటూ పోస్టర్‌లో రాసిన క్యాప్షన్ సినిమాపై ఆసక్తిని పెంచేస్తుంది. వరుణ్ తేజ్ చివరగా మట్కా సినిమాలో నటించగా.. బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. ఎఫ్ 3 తర్వాత సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న వరుణ్ తేజ్ మేర్లపాక సినిమాపై భారీగానే ఆశలు పెట్టుకున్నాడు.



# కుర్రాళ్ల మతిపోగుడుతున్న బాంధవి శ్రీధర్

బాంధవి శ్రీధర్ .. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది 2022లో విడు దలైన "మసూద" అనే తెలుగు సినిమాలో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంలో ఆమె దెయ్యం పట్టిన అమ్మాయి పాత్రలో నటించి, తన నటనా ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమా బాంధవి శ్రీధర్ మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. దాంతో ఆఫర్స్ కూడా క్యూ కట్టాయి. బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా అడుగుపెట్టడానికి ముందు చైల్డ్ ఆర్టిస్ట్‌గా కూడా పనిచేసింది. ఆమె "మిస్టర్ పర్‌ఫెక్ట్", "రభస", "మొగుడు", "రామయ్య వస్తావయ్య", "మజ్ను" వంటి తెలుగు సినిమాల్లో చిన్న పాత్రల్లో కని పించింది. అయితే, "మసూద" సినిమాతోనే ఆమెకు హీరోయిన్‌గా పెద్ద బ్రేక్ లభించింది. అంతేకాకుండా, బాంధవి శ్రీధర్ అందాల పోటీల్లో కూడా విజయం సాధించింది. ఆమె 2019లో "మిస్ ఇండియా రన్నరప్"గా నిలిచింది, అలాగే "మిస్ ఇండియా ఫ్యాషన్ ఐకాన్ 2019" మరియు "మిస్ ఇండియా మిస్ ఆంధ్రప్రదేశ్ 2019" టైటిల్స్‌ను గెలుచుకుంది. ప్రస్తుతం బాంధవి శ్రీధర్ తెలుగు చిత్ర పరిశ్రమలో మరిన్ని మంచి అవకాశాల కోసం చూస్తోంది. అలాగే సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. తన గ్లామరస్ లుక్స్ తో నెటిజన్స్ ను కట్టిపడేస్తుంది బాంధవి. తాజాగా ఈ చిన్నది కొన్ని అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. బోల్డ్ అండ్ బ్యూటీ ఫుల్ ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. త్వరలోనే ఈ బ్యూటీ ఆకట్టుకునే సినిమాతో వస్తుందని ఆమె అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# ఉగ్రవాద కదలికలపై తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : రజనీకాంత్



సముద్రతీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూపర్ స్టార్ రజనీకాంత్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కొత్త వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా దేశంలోకి చొరబడే అవకాశం ఉందని.. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. మన దేశ కీర్తిని దెబ్బతీసేందుకు ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా చొరబడి విధ్వంసం సృష్టిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా 26/11 ముంబై ఉగ్రదాడి ఘటనను రజనీకాంత్ ఉదహరించారు. ఈ దాడి ఘటనలో సుమారు 175 మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. అందువల్ల సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 100 మంది సీఐఎస్ఎఫ్ జవాన్లు పశ్చిమ బెంగాల్ నుంచి కన్యాకుమారి వరకు దాదాపు 7 వేల కిలోమీటర్ల సైకిల్ ప్రచార యాత్ర చేపట్టనున్నారని తెలిపారు. వారు మీ ప్రాంతాలకు వచ్చేటప్పుడు స్వాగతించాలని సూచించారు. కుదిరితే వారితో కొంచెం దూరం వెళ్లి వారికి సహకరించాలని కోరారు

# ఎన్టీఆర్ కొత్త లుక్

జపాన్ లో తెలుగు చిత్రాలకు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ఆర్ఆర్ఆర్ చిత్రంతో ఎన్టీఆర్ జపాన్ లో విశేషమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించుకున్నాడు. ఆయన నటించిన దేవర చిత్రం ఇప్పుడు జపాన్ లో విడుదల కానుంది. దేవర జపాన్ లో రిలీజవుతున్న నేపథ్యంతో, ప్రమోషన్స్ కోసం ఎన్టీఆర్ ప్రస్తుతం అక్కడే ఉన్నాడు. ప్రస్తుతం అక్కడ దేవర-ఎన్టీఆర్ మేనియా నెలకొంది. ఈ క్రమంలో, ఎన్టీఆర్ కు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి. స్లిమ్ లుక్ తో తారక్ కొత్తగా కనిపిస్తుండడాన్ని ఈ ఫొటోల్లో చూడొచ్చు. మరో విషయం ఏమిటంటే... ఎన్టీఆర్ కు జపాన్ లో అభిమాన సంఘం కూడా ఉంది. దేవర రిలీజ్ నేపథ్యంలో, టోక్యో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యోషి స్పందించారు. ఎన్టీఆర్ నటనను తాము ఎంతగానో ఇష్టపడతామని వెల్లడించారు. ఆయన సినిమాలు ఎప్పుడూ ఫ్రెష్ గా ఉంటాయని తెలిపారు. దేవర చిత్రం చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని యోషి చెప్పారు.

ఇక, జపాన్ లో ఎన్టీఆర్ హవా చూసి దేవర చిత్రబృందం ఆనందంతో పొంగిపోతోంది. దేవర చిత్రం జపాన్ ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా ఉంటుందని చిత్ర యూనిట్ తెలిపింది. ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలు, ఎమోషనల్ డ్రామా జపాన్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయని యూనిట్ సభ్యులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.





# ఆమె కూతురితో నటించటానికి కూడా సందేహించను : సల్మాన్‌ఖాన్

బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సికందర్. ఈ సినిమాకు మురుగదాస్ దర్శకత్వం వహించారు. ఇందులో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తుండగా.. కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో కనిపించనుంది. ఈ మూవీ మార్చి 30న ఈద్ పండుగ కానుకగా థియేటర్లలోకి రానుంది. అయితే, ఈ సినిమాలో రష్మిక, సల్మాన్ మధ్య ఏజ్ గ్యాప్‌పై నెట్టింట తీవ్ర విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఏజ్ గ్యాప్ వివాదంపై సల్మాన్ స్పందించారు. ఈ మేరకు విమర్శకులకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 'నాకు, హీరోయిన్ రష్మికకు మధ్య దాదాపు 31 ఏళ్ల వయసు తేడా ఉందని కొందరు అంటున్నారు. ఏజ్ గ్యాప్ విషయంలో రష్మికకు ఎలాంటి ప్రాబ్లమ్ లేదు. ఆమె తండ్రికి కూడా సమస్య లేదు. వాళ్లకే లేని సమస్య మీకు ఎందుకు..? రష్మికకు పెళ్లయ్యాక ఆమె కూతురితో కూడా నటిస్తా. వాళ్లకు లేని ప్రాబ్లమ్స్ మీకెందుకు..?' అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రస్తుతం సల్మాన్ రియాక్షన్ నెట్టింట వైరల్ అవుతోంది. బాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్టలలో సికందర్ ఒకటి. కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సత్యరాజ్ విలన్‌గా నటిస్తున్నాడు. రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేయగా.. మంచి స్పందన లభించింది.



# ఫుల్ ఎంటర్‌టైనింగ్‌గా సుహాస్ 'ఓ భామా అయ్యో రామ' టీజర్

వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న యంగ్ హీరో సుహాస్ 'ఓ భామా అయ్యో రామ' తో మరో అందమైన ప్రేమకథా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. తాజాగా మేకర్స్ ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌లో ప్రతి ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో నిండిపోయింది. ఇక ఈ ప్రేమకథలో మలయాళ నటి మాళవిక మనోజ్ హీరోయిగా నటిస్తోంది. ఈ సినిమాకు రామ్ గోధల దర్శకత్వం వహిస్తుండగా... వీ ఆర్ట్స్ పతాకంపై హరీశ్ నల్ల నిర్మిస్తున్నారు. మనికందన్ సినిమాటోగ్రఫీ చేయగా, రధన్ బాణీలు అందిస్తున్నారు. అనితా హసనందిని, అలీ, బబ్లూ పృథ్వీ రాజ్, రవీందర్ విజయ్, మొయిన్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ వేసవిలో సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613